

# ఎన్నబోయిన తాతరావు గారి దశ దిన కర్మ కార్యక్రమం లో పాల్గొని నివాళ్లు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ది. 24/01/2026 శనివారం ఏదులాపురం**
మున్సిపాలిటీ పరిధి లో గల బారుగూడెం 18 వ వార్డు కి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎన్నబోయిన నాగరాజు గారి తండ్రి ఎన్నబోయిన తాత రావు గారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్ర పటానికి పూలు వేసి వారి ఆత్మ కు శాంతి కలగాలని ప్రార్ధించి ఘన నివాళులర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. వారి కుటుంబానికి మనో ధైర్యం చెప్పి వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారితో పాటు మాజి సర్పంచ్ పల్లెర్ల. పాండు,స్థానిక కాంగ్రెస్ నాయకులు మారబోయిన. అజయ్ కుమార్, ఎన్నబోయిన. లక్ష్మీనారాయణ, బొడ్డు. మల్లేశం,



కుటుంబరావు, కోటయ్య, అంజయ్య, పరమేష్, సాయి,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం శేషి రెడ్డి,సుంకర రమేష్ బాబు, వేల్పుల శివ లింగం యాదవ్, కుదురుపాక కిరణ్ కుమార్, భద్ర చారి తదితరులు పాల్గొన్నారు



# దశదినకర్మ కు హాజరై నివాళులు అర్పించిన

**టియుడబ్ల్యూజె (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్**
**దాడుల నియంత్రణకమిటి జిల్లా కో-కన్వీనర్ బేతమల్ల సహదేవ్**



**కురవి జనవరి 24(మన మహతి న్యూస్):** మండలంలో నద్దునూరి సరోజన దశదినకర్మ కు హాజరై నివాళులు అర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించిన టియుడబ్ల్యూజె (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, ఈ..కార్యక్రమంలో దాడుల నియంత్రణకమిటి జిల్లా కో-కన్వీనర్ బేతమల్ల సహదేవ్, యూనియన్ నాయకులు, జర్నలిస్ట్ లు రోషయ్య, మడ్డి వీరన్న, బాలునాయక్, ఆమెడ నాగరాజు, వెంకన్న, నాగేశ్వరరావు, మాజీయంపిటిసి చిన్నం భాస్కర్, పేర్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎస్సీ రిజర్వేషన్

**-- 15% ప్రకారం ఎస్సీ లకు సీట్లు ఇవ్వాలి**
**- ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ లో ఎస్సీ లకు రిజర్వేషన్ ప్రకారం 9 స్థానాలు కేటాయించాలి**
**- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం ,**

**ఖమ్మం జనవరి 24/**ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎస్సీ (మాల)లకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన 15% రిజర్వేషన్ ప్రకారం మొత్తం 60 డివిజన్?లకు 9 సీట్లు రావాల్సి ఉండగా, తాజా రిజర్వేషన్ జాబితాలో కేవలం 7 సీట్లు మాత్రమే కేటాయించడం అన్యాయమని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ (టుసా) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం అన్నారు.ఈ విషయంపై ఈ రోజు ఖమ్మం డిప్యూటీ మున్సిపల్ కమిషనర్? శ్రీనివాసరావు ను కలిసి వినతిపత్రం



అందజేశారు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎస్సీ జనాభా గణన, సెన్సస్ ఆధారాలు, రిజర్వేషన్ లెక్కలు ప్రజలకు పారదర్శకంగా వెల్లడించాలని వారు డిమాండ్ చేశారు.ఎస్సీ సమాజానికి రాజ్యాంగం కల్పించిన హక్కులు సక్రమంగా అమలవ్వాలంటే 15% రిజర్వేషన్ ప్రకారం 9 సీట్లు కేటాయించాల్సిందేనని స్పష్టం చేశారు. అవసరమైతే ఈ అంశంపై రాష్ట్ర స్థాయిలో పోరాటం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీ ఎస్ ఎస్ ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం,మాలమహానాడు జిల్లా అధ్యక్షులు కొప్పుల రామారావు,సెక్రటరీ వరద వి.ఎన్. సాయిమరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# నేడు మక్తల్ లో సెట్విన్ సాంకేతిక శిక్షణ సంస్థ యువజన సర్వీసుల ప్రారంభోత్సవం.

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.**
1 వ.బ్యాచ్ ఉచిత శిక్షణ కార్యక్రమమువృత్తి నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు సెట్విన్ వారి ఆధ్వర్యంలోడాక్టర్ వాకిటి శ్రీహరి రాష్ట్ర మంత్రివర్యులు సొంత నిధులచే ఉచిత శిక్షణ ఇవ్వబడును, ఇట్టి కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి చేతుల మీదుగా ప్రారంభించబడునుతేదీ-:25-1-26 ఆదివారం ఉదయం 10 గంటల నుండి శిక్షణ తరగతులు ప్రారంభించబడునుస్థలం-: మంత్రి క్యాంపు కార్యాలయం ఎంపీడీవో ఆఫీస్ పక్కన.రాయిచూర్ రోడ్, మక్తల్రాష్ట్ర ప్రభుత్వము వారిచే మక్తల్ పట్టణం లో ఏర్పాటుచేసిన వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం



నందు నిరుద్యోగులైన యువతి యువకులకు వివిధ స్వయం ఉపాధి కోర్సులలో సెట్విన్ వారి వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగును...కావున నిరుద్యోగులైన ఆసక్తి గల యువతిడ యువకులకు కోరడమేమనగా స్వయం ఉపాధి కోర్సుల కొరకు శిక్షణ ఇవ్వడం జరుగును అందులో

1. బ్యూటీషియన్ కోర్స్ బ్యూటీ పార్లర్
2. ఫ్యాషన్ డిజైనింగ్ మరియు గార్మెంట్ తయారీ
3. కంప్యూటర్ కోర్స్
4. మగ్గం వర్క్
5. ఎలక్ట్రీషియన్
6. రి ఫ్రీజిరేషన్డ ఎయిర్ కండిషన్ వృత్తులపై 3 నెలల శిక్షణ ఇవ్వబడును...


# జర్నలిజానికే వన్నె తెచ్చిన ఆదర్శప్రాయుడు చంద్ర

**మన మహతి న్యూస్ ప్రతినిధి (బి.వి.ఎస్.ఎన్ మూర్తి)పాల్వంచ:**
జర్నలిస్టుగా సుదీర్ఘ కాలంగా పనిచేస్తూ, పాత్రికేయ రంగానికే వన్నె తెచ్చిన ఆదర్శప్రాయుడు చంద్ర నరసింహారావు అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డి.సి.ఎమ్.ఎస్.మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ జర్నలిస్ట్ కాలని కి చెందిన చంద్ర నరసింహారావు గత 25 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా పనిచేసి,అందరి మన్ననలు పొందిన సందర్భంగా పాల్వంచ పౌరసమాజం ఆధ్వర్యంలో శనివారం ఘన సన్మానం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్వాల బొకే, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాల్వంచ ప్రజలతో నిత్యం మమేకమై వుంటూ, జర్నలిస్టుగానే కాకుండా ప్రజాసేవలో వుండే మంచి నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్.పి.టి.సి.సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు మహీపతి



రామలింగం,వై. వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి మధుసూధనరావు, తదితరులు పాల్గొన్నారు.

# రథసప్తమి విశిష్టతను వివరించిన గొడవర్తి రంగనాథచార్యులు



**మన మహతి న్యూస్ ప్రతినిధి(బి.వి.ఎస్.ఎన్ మూర్తి) పాల్వంచ:**రథసప్తమి మాఘ శుద్ధ సప్తమి రోజు జరిగే పవిత్ర పండుగ.ఇది సూర్య భగవానుని జయంతి రోజుగా గుర్తించబడుతుంది. ముఖ్యంగా సూర్యుడు ఏడు గుర్రాలతో రథంపై దక్షిణాయనం ముగించి ఉత్తరాయణం ప్రారంభించే రోజు.ఈ రోజు ఆరోగ్యం, ఆయుష్షు,శక్తిని పెంచుతుందని భక్తులు విశ్వసిస్తారు.పూజా విధానం ఉదయం స్నానం చేసి అర్ఘ్యం అర్పించాలి.ఆవుపాలు పొంగించి,కొత్త బియ్యం, బెల్లం,నెయ్యి,ఏలకులతో పాయసం చేయాలి.చిక్కుడు ఆకులపై (పిడకల) ప్రసాదం ఉంచి సూర్యునికి నైవేద్యం సమర్పించాలి.సూర్య మంత్రాలు జపించి నీరు, పానకం, అరటిపండు అర్పించడం మంచిది. ఈ ప్రసాదం మనలోని ఒత్తిడి తగ్గించి,రోగ నిరోధక శక్తి పెంచుతుంది.మాఘ మాసంలో ఆదివారం అత్యంత విశేషం దాంతో రథసప్తమి ఆదివారం రావడం మరింత విశేషం ఆరోగ్య సమస్యలు హృద్రోగ సమస్యలు ఆది వ్యాధుల ప్రభావం వీటన్నిటికీ రథసప్తమి రోజు సూర్య భగవానునికి పూజ చేసిన ఎడల అన్ని బాధలు తీరుతాయని శాస్త్రాలు చెబుతున్నాయని అన్నారు. కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అల్లూరి సెంటర్ భక్తులందరికీ రథసప్తమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిసి, ఎస్సీ, ఎస్టీ,జేఏసీ వరంగల్ ఆవిర్భావ సభలో బానోత్ సునీల్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ

**వరంగల్ జిల్లా జనవరి 24 న్యూస్** నంగరభేరి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో దీజ రాజ రా మైనారిటీ లు అందరూ కలసి రాజ్యాధి కారం సాధించ బోతుందని చెప్పడం జరిగింది అదే విధంగా డాక్టర్ విశారదన్ నాయకత్వం వహిస్తున్న జీరాజ అన్ని జిల్లాల్లో కమిటీ లు వేయాలని చెప్పడం జరిగింది.2029 లో తెలంగాణ రాష్ట్రా లో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని అదే విధంగా గా పార్లమెంట్ లో కూడా పోటీ చేస్తుందని చెప్పడం జరిగింది. బీసీ రిజర్వేషన్ కోసం మా ఎల్ హెచ్ పి ఎస్ నంగరభేరి ఎప్పుడూ మద్దతు ఉంటుందని బానోత్ సునీల్ నాయక్ మాట్లాడుతూ చెప్పడం జరిగింది





# జిల్లా పర్యవేక్షణ లో భాగంగా ఈ రోజు గురు వారం పిఎస్ డిఐటీ టీమ్ 2

**- కమలాపూర్ మండలం కమలాపూర్ ప్రాథమిక పాఠశాల ను పర్యవేక్షణ బృందం నోడల్ ఆఫీసర్ ల్. నరేంద్రనాయక్, సభ్యులు బి. శివప్రసాద్, ఎష్ట్ర. శ్రీనివాస్**



**వరంగల్ జిల్లా జనవరి 23 మన మహతి న్యూస్:-** కమలాపూర్ ప్రాథమిక పాఠశాలను పర్య వేక్షణ బృందం నోడల్ ఆఫీసర్ నరేందర్ నాయక్, సభ్యులు బి శివ ప్రసాద్, సిహెచ్ శ్రీనివాస్,మానిటరింగ్ చేయటం జరిగింది పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వీరబ్రహ్మాచారీ, ఉపాధ్యాయులు సుజాత, లక్ష్మణరెడ్డి లతో సమావేశమై విద్యా విషయ సంబంధిత పలు రిజిస్టర్లు,టావీ సామాగ్రి పరిశీలించారువిద్యార్థుల గుణత్మక ప్రగతికి వారు చేస్తున్న కృషిని పరిశీలించడం జరిగింది అలాగే విద్యార్థుల అనుభవాలను కథల సంపుటి కమలాపూర్ మన బడి కథలు గా డిజిటలిసాషన్ చేయడాన్ని ప్రత్యేకంగా ప్రశాంశిస్తూ,విద్యార్థులు శారీరకంగా, మానసికంగా మరింతగా మెరుగు పడేందుకు తగు సూచనలు చేస్తూ , టీచర్ హ్యాండ్ బుక్, టెస్ట్ బుక్స్ , వర్క్ బుక్ మధ్య అలైన్మెంట్ ఉండేలా చూడాలని టీం సభ్యులు పేర్కొన్నారు..

# జిల్లావ్యాప్తంగా “అర్రైవ్ అలైవ్” కార్యక్రమం

**- హెల్మెట్లు ధరించి నిర్వహించిన బైక్ ర్యాలీ**
**- మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యం**
**- జిల్లా ఎస్పీ డా.శబరీష్**

**మహబూబాబాద్ జిల్లా జనవరి 24(మన మహతి న్యూస్ ):**
రోడ్డు ప్రమాదాలను నియంత్రించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశంతో రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న “అర్రైవ్ అలైవ్” కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జిల్లా కేంద్రంలో హెల్మెట్లు ధరించి నిర్వహించిన బైక్ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్యా మురళీ నాయక్, ఎంఎల్సీ రవీందర్ రావు తో పాటు జిల్లా ఎస్పీ డా. శబరీష్, పోలీస్ అధికారులు, టీఎన్?జీవో సంఘం ప్రతినిధులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు, యువత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణ నష్టానికి దారి తీస్తుందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు.అనంతరం ఎంఎల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ, “అర్రైవ్ అలైవ్” కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెరుగుతోందని,



ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించినప్పుడే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ, గత 9 రోజులుగా జిల్లావ్యాప్తంగా “అర్రైవ్ అలైవ్” కార్యక్రమంలో భాగంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ 9 రోజుల కాలంలోరోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీలు, బైక్ ర్యాలీలు, పాఠశాలలు--కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు, మార్కెట్లు, బస్టాండ్లు, రద్దీ ప్రాంతాల్లో ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై విస్తృతంగా అవగాహన కల్పించామని చెప్పారు.హెల్మెట్, సీట్?బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే మరణాలు కుటుంబాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి “అర్రైవ్ అలైవ్” సందేశాన్ని ఆచరణలో పెట్టాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

